762) సాళంగనాట

ప॥ తానెంత బ్రదుకెంత దైవమా నీమాయయెంత । మానవుల లంపటాలు మరి చెప్పగలదా ॥

చ॥ చెలగి నేల బారేటి చీమసయితమును । కలసి వూరకే పారుగమ్మర నెందో మరలు ।
తలమోచి కాపురము ధాన్యములు గూడబెట్టు । యిల సంసారము దనకిక నెంతగలదో ॥

చ॥ యేడో బాయిట బారే యీగ సయితమును । వాడుదేర నడవుల వాలి వాలి ।
కూడపెట్టు దేనెలు గొందుల బిల్లలబెట్టు । యేడకేడ సంసారమికనెంత గలదో ॥

చ॥ హెచ్చి గిజిగాండ్లు సయితమెంతో గూడువెట్టు । తెచ్చి మిణుగురు బురువు దీపము పెట్టు ।
తచ్చి శ్రీవేంకటేశ నీదాసులు చూచినగుచు । రిచ్చలదాని సంసార మికనెంతగలదో ॥